## క్లుప్తంగా

### మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట



జర్జంగి-శ్రీముఖలింగం రోడ్డును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్

**జలుమూరు:** వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలో వచ్చిన తర్వాత గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించిందని నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ అన్నారు. జర్జంగి నుంచి శ్రీముఖలింగం వరకు సుమారు 25 కిలో మీటర్ల మేర రూ.36.7 కోట్లతో నిర్మాణం చేసిన బీటీ రోడ్డును బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని వర్గాల శ్రేయస్సే లక్ష్యంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలన అందిస్తున్నామన్నారు. పోలాకి జెడ్పీటీసీ సభ్యుడు ధర్మాన కృష్ణచైతన్య, ఎంపీపీ వాన గోపి, వైస్ ఎంపీపీ తంగి మురళీకృష్ణ, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు కనుసు సీతారాం, పార్టీ నాయకులు మెండ కృష్ణ, సచివాలయ కన్వీనర్ ధర్మాన జగన్, వాన రాజు, మండల సలహాదారుడు పైడి విఠలరావు, బగ్గు లక్ష్మణరావు, తర్ర భాస్కరరావు, కోన దామోదరరావు, జుత్తు నేతాజి, వెలమల అసిరినాయుడు తదితరులు పాల్గొన్నారు.

### ఆహార పొట్లాల పంపిణీ



అనాథలకు ఆహారం అందజేస్తున్న దృశ్యం

**ఆమదాలవలస రూరల్:** పట్టణంలో రైల్వేస్టేషన్, ఆర్టీసీ కాంప్లెక్స్ ఆవరణలో ఉన్న అనాథులు, వృద్ధులకు కృత్విక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం ఆహారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఫౌండర్ చిగురుపల్లి చిన్ను మాట్లాడుతూ సేవా కార్యక్రమాలు చేసేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని కోరారు. పేదలను ఆదుకునేందుకు తమ ఫౌండేషన్ ద్వారా కృషి చేస్తామని తెలిపారు. సేవా కార్యక్రమాలు వల్ల పేదలకు మేలు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాతిన అన్నంనాయుడు, రామ్మూర్తి, హరీష్, దుర్గ, హేమంత్ పాల్గొన్నారు.

### భూములపై హక్కులు కల్పించాలి



వినతిపత్రం అందిస్తున్న గిరిజనులు

**సరుబుజ్జిలి:** గిరిజనులు సాగు చేస్తున్న భూములపై హక్కులు కల్పించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి చాపర వెంకటరమణ తెలిపారు. ఈ మేరకు స్థానిక తహసీల్దార్ లక్ష్మీనారాయణకు కార్యాలయంలో బుధవారం వినతిపత్రం అందించారు. మండలంలోని చిగురువలస పంచాయతీ పరిధిలోని బసమామిడివలసలో 8 గిరిజన కుటుంబాలు ఏళ్ల తరబడి 35 ఎకరాలు సాగు చేస్తూ జీవనం సాగిస్తున్నారన్నారు. ప్రస్తుతం జరుగుతున్న భూ సర్వేలో హక్కులు కల్పించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. వినతిపత్రం అందించినవారిలో ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొన్న శ్రీనివాసరావు, గిరిజనులు సవర ధర్మారావు, సవర శ్రీనివాసరావు, సవర వసంతరావు, సవర చిన్న చుక్కయ్య, సవర అప్పలనరసమ్మ పాల్గొన్నారు.

### అగ్ని ప్రమాద బాధితులకు పరామర్శ



బాధితులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కృష్ణదాస్

**జలుమూరు:** రామకృష్ణాపురం అగ్నిప్రమాద బాధితులను అన్ని విధాలా ఆదుకుంటామని, ఇళ్ల మంజూరుకు ప్రతిపాదనలు పంపనున్నామని నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ అన్నారు. అగ్నిప్రమాద బాధితులను బుధవారం పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. వైఎస్సార్‌సీపీ నాయకులు ఉన్నారు.

### 68 మందికి వైద్య పరీక్షలు



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

**హిరమండలం:** ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమంలో భాగంగా గిరిశిఖర గ్రామం పెద్దగూడలో బుధవారం వైద్య శిబిరం నిర్వహించారు. 68 మందికి వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేసినట్లు హిరమండలం పీహెచ్‌సీ వైద్యాధికారి సాయిగీత తెలిపారు. హెచ్‌వీ రోజారమణి, ఎంఎల్‌పీ అశోక్, డీఓ సీతారామరాజు తదితరులు సేవలందించారు.

## వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో..

# మహిళలే మహారాణులు

- వైఎస్సార్ ఆసరా చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యేలు ధర్మాన కృష్ణదాస్, రెడ్డి శాంతి



నరసన్నపేట: మబగాంలో చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే కృష్ణదాస్, పేరాడ తిలక్

**పోలాకి (నరసన్నపేట):** వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో మహిళలే మహారాణులని నరసన్నపేట ఎమ్మెల్యే, పార్టీ జిల్లా అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్ అన్నారు. పోలాకి మండలం మబగాంలో ఆసరా పథకం ద్వారా లబ్ధి పొందిన మహిళలతో మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితుడు ముద్దాడ బైరాగినాయుడు అధ్యక్షతన బుధవారం సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే కృష్ణదాస్ మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా జగనన్న బాధ్యతలు తీసుకున్న తరువాత మహిళల పేరుతో అన్ని సంక్షేమ పథకాలు అమలు చేయడం జరిగిందన్నారు. ప్రధానంగా ఆసరా, చేయూత పథకాల ద్వారా మహిళలను లక్షాధికారులను చేశారన్నారు. రానున్న ఎన్నికల్లో మహిళలందరూ జగనన్నకు మద్దతుగా నిలవాలని కోరారు.

**వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం మహిళా పక్షపాతి..**

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం మహిళా పక్షపాతి అని శ్రీకాకుళం పార్లమెంట్ నియోజకవర్గం ఇన్‌చార్జి పేడాడ తిలక్ అన్నారు. అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అందించిన జగనన్నకు మద్దతుగా నలిచి మళ్లీ సీఎంగా చేసుకోవాలని కోరారు. పోలాకి జెడ్పీటీసీ ధర్మాన కృష్ణచైతన్య, డీసీసీబీ అధ్యక్షుడు కరిమి రాజేశ్వరరావు, జేసీఎస్ కన్వీనర్ కణితి సత్తిబాబు, ఎంపీపీ ముద్దాడ దమయంతి, మార్కెట్ కమిటీ చైర్మన్ దుంపల భాస్కరరావు, పార్టీ నాయకులు కణితి కృష్ణారావు, లండ ఎర్రయ్య, రెంటికోట త్రినాథరావు, వెలుగు ఏసీ కొండలరావు, ఏపీఎం రాజారావు పాల్గొన్నారు.

**1081 సంఘాలకు రూ.5.19 కోట్ల లబ్ధి..**

**పాతపట్నం:** గత ఎన్నికల ముందు డ్వాక్రా సంఘాలకు రుణాలు మాఫీ చేస్తామని ఇచ్చిన హామీకి అనుగుణంగా సంపూర్ణంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసి చిత్తశుద్ధిని చాటుకుందని పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి తెలిపారు. మండలంలోని మార్కెట్ యార్డ్ ఆవరణలో నాలుగో విడత వైఎస్సార్ ఆసరా రుణమాఫీ చెక్కు నమూనాను డ్వాక్రా మహిళలకు టెక్కలి సబ్ కలెక్టర్ నూరుల్ కమర్‌తో కలిసి బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం మహిళలను ఆర్థికంగా ఆదుకుందన్నారు. ఆసరా నిధులు 4 దఫాలుగా నేరుగా వారి పొదుపు ఖాతాలకు జమ చేశారన్నారు. మండలంలోని 34 గ్రామ పంచాయతీల్లో నాల్గో విడత 1081 సంఘాలకు చెందిన 11,370 మంది సభ్యులకు రూ.5,19,21,353 కోట్లు జమైందన్నారు. మండలంలోని నాలుగు విడతల్లో మొత్తం రూ.20.77 కోట్లు లబ్ధిదారుల ఖాతాల్లో ప్రభుత్వం జమ చేసిందన్నారు. టెక్కలి సబ్ కలెక్టర్ మాట్లాడుతూ 2019 ఏప్రిల్ 11 నాటికి పొదుపు సంఘాల బ్యాంక్ రుణాల అప్పు నిల్వ సొమ్మును నాలుగు దఫాలుగా నేరుగా వారి సంఘం పొదుపు ఖాతాలకు జమ చేయడం జరిగిందన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి లబ్ధిదారులతో కలిసి ఎమ్మెల్యే క్షీరాభిషేకం చేశారు. ఏపీడీ ఆర్.వి.రమణ, ఎంపీడీఓ జయంత్ ప్రసాద్, ఏపీఎం పి.మనోరత్నం, ఎంపీపీ దొర సావిత్రమ్మ, పీఏసీఎస్ అధ్యక్షుడు ఎం.శ్యామ్‌సుందరావు, ఏఎంసీ చైర్మన్ కె.అర్జునుడు, పార్టీ మండల అధ్యక్షుడు ఎస్.ప్రదీప్, సచివాలయ మండల కన్వీనర్ సూర్యం, ఆలయ కమిటీ చైర్మన్ ఈశ్వరరావు, సారిపల్లి ప్రసాద్, రామకృష్ణ, పంకజ్ దాస్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.



పాతపట్నం: మాట్లాడుతున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

## విద్యా రంగంలో డిజిటల్ విప్లవం

- ట్యాబ్‌లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే రెడ్డి శాంతి

**పాతపట్నం:** విద్యార్థుల బంగారు భవిష్యత్తే లక్ష్యంగా విద్యారంగంలో ఎన్నో విప్లవాత్మక సంస్కరణలకు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని, దానిలో భాగంగానే ఉచిత ట్యాబ్‌ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టిందని పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. కొరసవాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి విద్యార్థులకు టెక్కలి సబ్ కలెక్టర్ నూరుల్ కమర్‌తో కలిసి ట్యాబ్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఒక వైపు చదువు, మరో వైపు విద్యార్థులకు పౌష్టికాహారం అందిస్తున్నామన్నారు. పాఠశాలల్లో సకల సౌకర్యాలు కల్పించామన్నారు. విద్యార్థుల చదువు కోసం రాష్ట్రం ప్రభుత్వం అమ్మ ఒడి, జగనన్న విద్యా దీవెన, వసతి దీవెన, విద్యాకానుక, నాడు-నేడు తదితర పథకాలు, కార్యక్రమాలు తీసుకువచ్చామన్నారు. మండలంలో మొదటి విడతలో 340, రెండో విడతలో 400 ట్యాబ్‌లు వచ్చాయని ఎంఈఓ శ్రీధర్ తెలిపారు. టెక్కలి డీఎల్‌డీఓ అలివేలు మంగమ్మ, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు ప్రదీప్, మండల సచివాలయ కన్వీనర్ సూర్యం, ఏఎంసీ చైర్మన్, వైస్ చైర్మన్‌లు ఎం.తాతయ్య, అర్జునుడు, హెచ్‌ఎం సింహాచలం, సర్పంచ్ ఉమ, ఎంపీటీసీ సభ్యురాలు సుగుణకుమారి, కర్రి లక్ష్మీనారాయణ, మధుబాబు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



పాతపట్నం: ట్యాబ్‌లు అందజేస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి, సబ్ కలెక్టర్ నూరల్ కమర్

**ట్యాబ్‌ల పంపిణీ**

**నరసన్నపేట:** మడపాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న 8వ తరగతి విద్యార్థులు 36 మందికి ప్రభుత్వం సమకూర్చిన ట్యాబ్‌లను సర్పంచ్ మోహనరావు, ఎంపీటీసీ సభ్యుడు యాళ్ల అప్పలనాయుడు బుధవారం పంపిణీ చేశారు. ట్యాబ్‌లు సక్రమంగా వినియోగించుకోవాలన్నారు. మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితుడు యాళ్ల కృష్ణంనాయుడు, హెచ్‌ఎం జి.మల్లేష్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



నరసన్నపేట: ట్యాబ్‌లతో 8వ తరగతి విద్యార్థులు

### ఆన్‌లైన్‌లో నమోదుచేయండి

**నరసన్నపేట:** ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల వివరాలన్నీ ఆన్‌లైన్‌లో పొందుపరచాలని డిప్యూటీ ఈఓ పగడాలమ్మ అన్నారు. నరసన్నపేటలో బుధవారం సీఆర్పీలు, ఎంఈఓ కార్యాలయ సిబ్బందితో సమావేశమయ్యారు. మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించాలని, పాఠశాలల రికార్డుల నిర్వహణపై దృష్టి పెట్టాలని సూచించారు. ఏపీఓ తేజ, ఎండీఎం ఇన్‌చార్జి శరత్, ఎంఈఓలు దాలినాయుడు, శాంతారావు పాల్గొన్నారు.

### పాలిటెక్నిక్ కళాశాలలో.. ఉచిత ఉపాధి కోర్సులు

**ఆమదాలవలస రూరల్:** మండలంలో దన్నానపేట గ్రామ సమీపంలో ఉన్న ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఉచిత ఉపాధి కోర్సులకు శిక్షణ ఇస్తున్నట్లు ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ ఎ.గోపి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 18 నుంచి 30 ఏళ్ల వయస్సు గల అభ్యర్థులు, 10 తరగతి, ఆపై విద్యార్హత గలవారు అర్హులని తెలిపారు. డొమెస్టిక్ డేటా ఎంట్రీ ఆపరేటర్, అసిస్టెంట్ ఎలక్ట్రీషియన్ కోర్సులు అందుబాటులో ఉన్నాయని, ఆసక్తి గల అభ్యర్థులు కళాశాలలో సంప్రదించాలన్నారు. మరిన్ని వివరాలకు ఫోన్ 75690 77449 నంబర్‌ను సంప్రదించాలన్నారు.

### వడ్డీ రాయితీ సద్వినియోగం చేసుకోవాలి

**సరుబుజ్జిలి:** కొత్తకోట ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘంలో రుణాలు తీసుకున్న రైతులు ఫిబ్రవరి 25లోగా రుణాలు తిరిగి చెల్లిస్తే కేవలం 7 శాతం కట్టాల్సి ఉంటుందని చైర్మన్ కొవిలాపు చంద్రశేఖర్, సీఈఓ బి.రామారావు బుధవారం ప్రకటనలో తెలిపారు. ఫిబ్రవరి 25 దాటిన తరువాత చెల్లించినవారు 13 శాతం వడ్డీ చెల్లించాల్సి ఉంటుందన్నారు. రైతులు ఈ విషయాన్ని గ్రహించి సకాలంలో రుణాలు చెల్లించాలన్నారు.

## ఉల్లాసంగా.. ఉత్సాహంగా



పాతపట్నం: వాలీబాల్ పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి



ఆమదాలవలస రూరల్: ఆటల పోటీలను ప్రారంభిస్తున్న డీపీఓ రవికుమార్



నరసన్నపేట: కబడ్డీ ఆడుతున్న క్రీడాకారులు

**పాతపట్నం:** యువత క్రీడా స్ఫూర్తి చాటి ప్రత్యేక గుర్తింపు తెచ్చుకోవాలని పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. మండలంలోని కొరసవాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో ఆడుదాం-ఆంధ్రా నియోజకవర్గ స్థాయి పోటీలను టెక్కలి సబ్ కలెక్టర్ నూరుల్ కమర్‌తో కలిసి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత క్రీడాకారుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం క్రీడా పోటీలను నిర్వహిస్తోందన్నారు. వాలీబాల్, ఖోఖో, టెన్నిస్ క్రీడలను ఎమ్మెల్యే, సబ్ కలెక్టర్ ప్రారంభించారు. టెక్కలి డీఎల్‌డీఓ అలివేలు మంగమ్మ, ఎంపీడీఓ జయంత్ ప్రసాద్, ఎంఈఓ శ్రీధర్, పీడీ శేఖర్‌బాబు, హెచ్‌ఎం సింహాచలం, పీఈటీలు, వైఎస్సార్‌సీపీ నాయకులు చంద్రయ్య, ప్రదీప్, అర్జునరావు, తాతయ్య, లక్ష్మీనారాయణ, రాము, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

**ప్రతిభను వెలికితీసేందుకు..**

**ఆమదాలవలస రూరల్:** యువతలో క్రీడాస్ఫూర్తి నింపేందుకే ప్రభుత్వం ఆడుదాం-ఆంధ్ర పోటీలను నిర్వహిస్తోందని డీపీఓ రవికుమార్ అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నియోజకవర్గ స్థాయి ఆడుదాం-ఆంధ్ర పోటీలను బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న క్రీడాకారులను వెలుగులోకి తీసుకురావడానికి ఇటువంటి క్రీడలు ఎంతో దోహదపడతాయన్నారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడలపై ఆసక్తి చూపాలన్నారు. ఎంపీడీఓ ఎస్.వాసుదేవరావు, పీఈటీలు పాల్గొన్నారు.

**క్రీడా స్ఫూర్తి అవసరం**

**నరసన్నపేట:** స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఆడుదాం-ఆంధ్రా నియోజకవర్గ స్థాయి ఆటల పోటీలను ఎంపీపీ ఆరంగి మురళి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ పోటీలను నిర్వహిస్తోందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో క్రీడాకారులను గుర్తించేందుకే ఈ పోటీలు ఉపయోగపడతాయన్నారు. ఎంపీడీఓ మధుసూదనరావు, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు చింతు రామారావు, జేసీఎస్ కన్వీనర్ సురంగి నర్సింగరావు, గొట్టిపల్లి సర్పంచ్ అవ్వ రవీంద్ర, వైఎస్సార్‌సీపీ నాయకుడు దుల్ల రమణ తదితరులు పాల్గొన్నారు.

## గడపగడపలో సంతోషం



తాడివలసలో సంక్షేమ పథకాల లబ్ధిని వివరిస్తున్న స్పీకర్ తమ్మినేని సీతారాం

- శాసన సభ స్పీకర్ తమ్మినేని సీతారాం

**పొందూరు:** గ్రామాల్లో ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటిని పరిష్కరిస్తుండటంతో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ప్రజాదరణ పొందిందని స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. మండలంలోని తాడివలస పంచాయతీలో లచ్చయ్యపేట, గంగ్రేడు గ్రామాల్లో ఈ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. గ్రామంలో ఇంటింటికీ వెళ్లి సంక్షేమాన్ని వివరిస్తూ, సమస్యలు తెలుసుకున్నారు. ఇంటింటికీ సంక్షేమ ఫలాలు అందుతుండటంతో సీఎం జగన్‌పై ప్రజల్లో నమ్మకం పెరిగిందన్నారు. ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా సీఎం జగన్ పరిపాలన చేస్తున్నారన్నారు. సంక్షేమ పథకాలు అందాలంటే మరోసారి జగనన్నను సీఎంను చేయాలని కోరారు. జెడ్పీటీసీ సభ్యుడు లోలుగు కాంతారావు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పప్పల రమేష్ కుమార్, పీఏసీఎస్ అధ్యక్షుడు కొంచాడ రమణమూర్తి, ఏఎంసీ చైర్మన్ బి.సునీల్, కాపు కార్పొరేషన్ డైరెక్టర్ కిల్లాన సూర్యారావు, పార్టీ నాయకులు తమ్మినైన కృష్ణకుమారి, చింతాడ ప్రసాద్, తమ్మినైన వాసుదేవరావు, పైడి పోలయ్య, గురుగుబెల్లి లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

## భీమిలి సభను విజయవంతం చేయాలి



మాట్లాడుతున్న స్పీకర్ తమ్మినేని సీతారాం

**ఆమదాలవలస:** ఈ నెల 27న విశాఖపట్నం జిల్లాలోని భీమిలిలో సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఎన్నికల శంఖారావం పూరించనున్నారని ఏపీ శాసన సభ స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. స్థానిక మార్కెట్ యార్డులో ఆమదాలవలస నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ క్యాడర్‌తో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ రాష్ట్రం అన్ని రంగాల్లోనూ ప్రగతి బాటలో పయనిస్తోందన్నారు. నాలుగు మండలాలతోపాటు, మున్సిపాలిటీ పరిధిలోని పార్టీ ముఖ్య నేతలందరూ భీమిలి సభలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. నియోజకవర్గ పరిశీలకులు, ఎమ్మెల్సీ రఘు రాజు మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వ్యవసాయం, విద్య, వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యత ఇచ్చిందన్నారు. పార్టీ నిర్వహించే కార్యక్రమాలను ప్రజలకు వివరించాల్సిన బాధ్యత ముఖ్య నేతలపై ఉందన్నారు. ఎన్నికల శంఖారావం సిద్ధం బ్రోచర్లను ఆవిష్కరించారు. పార్టీ రాష్ట్ర యువజన విభాగ ప్రధాన కార్యదర్శి తమ్మినేని చిరంజీవినాగ్, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 1352 రెవెన్యూ గ్రామాల్లో డ్రోన్ సర్వే పూర్తి



సర్వే రికార్డులను పరిశీలిస్తున్న కొండలరావు

**ఎల్.ఎన్.పేట:** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర భూముల రీ సర్వేలో భాగంగా ఇప్పటి వరకు 1,352 రెవెన్యూ గ్రామాల్లో డ్రోన్ సర్వే పూర్తి చేశామని సర్వే విభాగం జిల్లా ఉప సంచాలకుడు బి.కొండలరావు అన్నారు. ఎల్.ఎన్.పేట తహశీల్దారు కార్యాలయంలో సర్వే రికార్డులను బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 1,465 రెవెన్యూ గ్రామాలకుగాను ఇప్పటి వరకు 1,352 గ్రామాల్లో 6.21 లక్షల ఎకరాల్లో డ్రోన్ ద్వారా సర్వే పూర్తి చేశామన్నారు. 1100 రెవెన్యూ గ్రామాలకు సర్వే మ్యాపులు వచ్చాయని చెప్పారు. 72 రెవెన్యూ గ్రామాల్లో నెట్ సిగ్నల్ లేకపోవటంతో ప్రత్యామ్నాయ పద్ధతుల ద్వారా సర్వే పూర్తి చేస్తామన్నారు. సర్వే పూర్తయిన 727 రెవెన్యూ గ్రామాల్లో నోటిఫికేషన్ ప్రక్రియ పూర్తి చేశామని వివరించారు. మున్సిపాల్టీలు, కార్పొరేషన్‌ల పరిధిలో 55 రెవెన్యూ గ్రామాలు విలీనం అయ్యాయని, వీటి పరిధిలో 19 రెవెన్యూ గ్రామాల్లో డ్రోన్ సర్వే పూర్తయిందని తెలిపారు. వంశధార రిజర్వాయర్ నిర్మాణంలో నాలుగు, కొవ్వాడ అణువిద్యుత్ ప్లాంటేషన్ నిర్మాణంలో రెండు గ్రామాలు కలిసిపోయాయని చెప్పారు. కార్యక్రమంలో సర్వే జిల్లా పరిశీలకుడు కె.రమేష్, సర్వే ఉప పరిశీలకులు (టెక్కలి డివిజన్) మామిడి జనార్దనరావు, ఎల్.ఎన్.పేట. మండల సర్వేయర్ రెడ్డి గవరయ్య, గ్రామ సచివాలయ సర్వేయర్లు పాల్గొన్నారు.

## బాలికల విద్యకు అధిక ప్రాధాన్యం



పాతపట్నం: విద్యార్థులను సత్కరిస్తున్న హెచ్‌ఎం వైకుంఠరావు



హిరమండలం: కేజీబీవీలో బాలికా దినోత్సవం



పొందూరు: తాడివలసలో మానవహారంగా ఏర్పడిన బాలికలు

**పాతపట్నం:** స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జాతీయ బాలికా దినోత్సవాన్ని బుధవారం నిర్వహించారు. బాలికలు ఆత్మస్థైర్యం పెంపొందించుకోవాలని హెచ్‌ఎం ఎస్.వైకుంఠరావు అన్నారు. ప్రతిభ చూపించిన విద్యార్థినులను సత్కరించారు. బాలికలు మంచి ఆలోచనతో లక్ష్యం వైపు వెళ్లాలని సూచించారు. ఆత్మ రక్షణకు కరాటే వంటివి నేర్చుకోవాలన్నారు. వివిధ చట్టాలపై అవగాహన కల్పించారు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**హిరమండలం:** బాలికా విద్యకు ప్రభుత్వాలు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నాయని కస్తూర్బా బాలిక విద్యాలయం ప్రత్యేకాధికారి ఎస్.కృష్ణవేణి అన్నారు. బుధవారం పాఠశాలలో జాతీయ బాలికా దినోత్సవాన్ని నిర్వహించారు. పాఠశాలలో ప్రత్యేక కార్యక్రమాలను చేపట్టారు. రంగవల్లులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. సీఆర్టీలు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

**ఆమదాలవలస:** లింగ వివక్షత లేని సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషిచేయాలని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.ఎస్.ఎస్ స్వామి అన్నారు. డిగ్రీ కళాశాల మహిళా సాధికార విభాగం ఆధ్వర్యంలో బుధవారం జాతీయ బాలికా దినోత్సవం ఘనంగా నిర్వహించించారు. బాలికా సంరక్షణ చట్టాలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు. మహిళా సాధికార విభాగం కన్వీనర్ ఉషాపద్మిని, అధ్యాపకులు అష్టలక్ష్మి, సాయి కుమార్, రాజశేఖర్, బాలరాజు, జగన్నాథరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

**పొందూరు:** జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా తాడివలస పీఎల్ఎన్ జెడ్పీ ఉన్నత పాఠశాలలో బాలికలు మానవ హారం నిర్వహించారు. హెచ్‌ఎం బల్లకంటయ్య మాట్లాడుతూ బాలికలకు సమాన హక్కులు కల్పించడం, సంరక్షించడం, విద్యనందించడం వంటి బాధ్యత తల్లిదండ్రులపై ఉందన్నారు. బెజ్జిపురం యూత్ క్లబ్ సభ్యుడు హేమసుందర్ పాల్గొన్నారు.